ఆంధ్రజ్యోతి
5
ANDHRAJYOTHY
కృష్ణా జిల్లా వార్తలు
సోమవారం 20 అక్టోబరు 2025



బీసెంట్ రోడ్డులోని ఓ కిరాణా దుకాణంలో కస్టమర్‌తో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

చంద్ర ప్రకాశం

పండుగ వేళ బెజవాడలో సీఎం చంద్రబాబు పర్యటన

సీఎం చంద్రబాబు రాకతో బెజవాడలో ఒక రోజు ముందే దీపావళి పండుగ వచ్చింది. బీసెంట్ రోడ్డులో పర్యటించిన ఆయన వీధి వ్యాపారులు, దుకాణదారులతో ముచ్చటించారు. వారి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. జీఎస్టీ తగ్గింపులపై ఆరా తీసి వారికి భరోసా ఇచ్చారు. దీపావళి వేళ చంద్రుడి వలే ప్రకాశిస్తున్న చంద్రబాబుతో సెల్ఫీ దిగేందుకు యువత పోటీ పడ్డారు. అంతటా పండుగ వాతావరణం నెలకొంది.



పున్నమిఘాట్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, భువనేశ్వరి దంపతులతో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, వసంత కృష్ణప్రసాద్, కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, ఫ్యార్బ్యాన్ మురళీ పార్క్ అధినేత ముత్తవరపు మురళీ కృష్ణ తదితరులు

బీసెంట్ రోడ్డులో వీధి వ్యాపారులు, దుకాణదారులతో ముచ్చట్లు

- పున్నమిఘాట్‌లో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్, దీపావళి వేడుకలకు సతీసమేతంగా హాజరు
- ఎంటర్‌టైన్‌మెంట్ ఈవెంట్స్‌కు విజయవాడ వేదిక కావాలి
- శని, ఆదివారాల్లో వినోదాత్మక ఈవెంట్స్ జరుపుకోండి
- నగర వాసులకు ముఖ్యమంత్రి పిలుపు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ /వన్‌టౌన్): "విజయవాడలో ఇక ప్రతి శని, ఆదివారాలు వినోదాత్మక ఈవెంట్స్ జరుపుకోండి. మీకు నచ్చిన పని చేసి ఎనర్జీని చార్జ్ చేసుకోండి. మిగిలిన రోజుల్లో రెట్టించిన ఉత్సాహంతో పని చేయండి" అంటూ నగర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. పున్నమిఘాట్‌లో ఆదివారం

మిగతా 8లో..

వర్షంతో వణుకు

జిల్లాలో కోతకు సిద్ధమైన వరి పొలాలు

వర్షాలు అన్నదాతలను వణికిస్తున్నాయి. వరి పొలాలు కోతకు సిద్ధమవ్వడంతో యంత్రాలతో నూర్పిడికి రైతులు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆదివారం ఒక్కసారిగా భారీ వర్షం పడటంతో ఆందోళన చెందుతున్నారు. ఈ నెల 25వ తేదీ వరకు వర్షాలు పడతాయనే వాతావరణశాఖ హెచ్చరికలు వారిని మరింతగా కలవరపెడుతున్నాయి.

యంత్రాలతో నూర్పిడికి సన్నాహాలు చేస్తున్నరైతులు

- ఆదివారం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం
- ఉంగుటూరులో అత్యధికంగా 102.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు





మచిలీపట్నం లక్ష్మీటాకీస్ సెంటర్లలో నిలిచిన వర్షపు నీరు (ఇన్‌సెట్‌లో) బందరు మండలంలో కోతకు సిద్ధమైన వరి చేను

వరి పంట కోతకు సిద్ధమైన దశలో..

జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 1.60 లక్షల హెక్టార్లలో వరి పంటను సాగు చేశారు. ముం దస్తుగా వరి నాట్లు, వెదజల్లే పద్ధతిన నాట్లు వేసిన పొలాల్లోని పైరు ఈని కంకులు పాలు పోసుకునే దశలో ఉన్నాయి. తక్కువ రోజుల వ్యవధిలో కోతకు వచ్చే వరి వంగడాలు సాగు చేసిన ప్రాంతాల్లో దీపావళి అమావాస్య అనంతరం ఈ నెలాఖరు నుంచి

మిగతా 8లో..

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: నైరుతి రుతుపవనాల తిరోగమనం, ఈశాన్య రుతుపవనాల ఆగమన సందర్భంగా సముద్ర ఉపరితలంపై ఏర్పడిన ఆవర్తన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆదివారం ఒక మోస్తరు నుంచి భారీ వర్షం పడింది. ఈ నెల 21వ తేదీన బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడి 25వ తేదీ వరకు కోస్తాతీరం వెంబడి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో జిల్లా రైతుల్లో ఆందోళన నెలకొంది.

జిల్లా సగటు వర్షపాతం 34.09 మిల్లీ మీటర్లు

జిల్లాలో ఆదివారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. భారీ వర్షాల కారణంగా మచిలీపట్నం, గుడివాడ, గన్నవరం, తదితర ప్రాంతాల్లో రహదారులపై వర్షపునీరు నిలిచిపోయింది. ఆదివారం ఉదయం 8.30 గంటల వరకు ఉంగుటూరులో అత్యధికంగా 102.4 మిల్లీమీటర్లు, అత్యల్పంగా మోపిదేవిలో 3.0 మిల్లీమీటర్లు కురిసింది. జిల్లా సగటు వర్షపాతం 34.09 మిల్లీమీటర్లుగా నమోదైంది. నందివాడలో 74.6 మిల్లీ మీటర్లు, గన్నవరంలో 70.6, గుడివాడలో 69.2, గూడూరులో 63.2, ఘంటసాలలో 60.2, బాపులపాడులో 52.4, బంటుమిల్లిలో 52.2, కృత్తివెన్నులో 48.6 మిల్లీమీటర్ల వర్షం పడింది. మిగిలిన మండలాల్లో 40 మిల్లీమీటర్ల కంటే తక్కువ వర్షపాతం నమోదైంది.

పశ్చిమ బైపాస్ ప్యాకేజీ-3 బ్యాలెన్స్ పనులపై సందిగ్ధం నెలకొంది. విద్యుత్ టవర్ల ఎత్తు పెంపు ప్రతిపాదనలపై నిర్ణయం తీసుకోవడంలో కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ మల్లగుల్లాలు పడుతోంది. ఎత్తు పెంచిన తర్వాత ల్యాంకో లైన్‌ను తీసేస్తే రూ.10 కోట్లు వృథాగా పోతాయని ఆలోచన చేస్తోంది. ఈ నేపథ్యంలో బైపాస్ పనులు మరింత ఆలస్యం కానున్నట్టు తెలుస్తోంది.

మల్లగుల్లాలు!

పశ్చిమ బైపాస్ ప్యాకేజీ-3 బ్యాలెన్స్ పనులపై సందిగ్ధం

- విద్యుత్ టవర్ల ఎత్తు పెంపుపై నిర్ణయం తీసుకోని మోర్తు
- ల్యాంకో లైన్‌ను తీసేస్తే ఏంటి పరిస్థితి అని ఆలోచన
- రూ.10 కోట్లు ఖర్చు పెట్టినా ఫలితం ఉండదని భావన
- మరింత జాప్యం కానున్న బైపాస్ పనులు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ): పశ్చిమ బైపాస్ ప్యాకేజీ-3 బ్యాలెన్స్ పనులు పూర్తి కావాలంటే... జక్కంపూడి, నైనవరం, సూరంపల్లి దగ్గర ల్యాంకో ట్రాన్స్‌మిషన్ హైటెన్షన్ టవర్ల ఎత్తు పెంచాలి. టవర్ల ఎత్తు పెంపునకు అనుమతులు కోరుతూ కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ (మోర్తు)కు ఎన్‌హెచ్ అధికారులు ప్రతిపాదనను పంపి చాలా కాలమైంది. మోర్తు నుంచి అనుమతులు రావటంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. మోర్తు నుంచి సకాలంలో ఎందుకు అనుమతులు రావటం లేదన్న దానికి బలమైన కారణాలు ఉన్నట్టుగా తెలుస్తోంది. ల్యాంకో లైన్ టవర్ల ఎత్తు పెంపునకు రూ.10 కోట్ల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ల్యాంకో లైన్‌ను మయన్మార్ దేశానికి చెందిన కంపెనీకి విక్రయించి ఉండటం వల్ల ఆ సంస్థ లైన్‌ను తొలగించుకునిపోతే.. రూ.10 కోట్లు బూడిదలో

మిగతా 8లో..

ఘనంగా మహాలక్ష్మీయాగం 8



పేదల అభ్యున్నతి పీ4తో వేగవంతం



పోరంకిలో పేదలకు నిత్యావసరాలు, బాణసంచా సామగ్రి అందజేస్తున్న టీడీపీ నేత అనుమోలు ప్రభాకరరావు

పెనమలూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో బడుగు బలహీన వర్గాలు, పేదల అభ్యున్నతి పీ4తోనే వేగవంతమవుతుందని టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు, అనుమోలు ఆదరణ ట్రస్టు అధ్యక్షుడు అనుమోలు ప్రభాకర రావు అభిప్రాయపడ్డారు. ఆదివారం ఆయన పోరంకిలో తాను పీ4 పథకం క్రింద దత్తత తీసుకొన్న యానాది కుటుంబాలతో ముందస్తు దీపావళి జరుపుకొని మాట్లాడారు. ఆ కుటుంబాలకు కావాల్సిన బాణసంచా, స్వీట్లు, నిత్యావసరాలు తదితరాలను అందించి వారితో కులాసాగా గడిపారు. వారితో కలిసి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో దత్తత కుటుంబాలతో పాటు ఎంపీడీవో బండి ప్రణవి, చెన్నుపాటి శ్రీనివాస రావు, బొప్పన లావణ్య, దండమూడి సాయి సుధ, యాళ్ల చక్రవర్తి, బొంగరాల అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	137, 146, 157
చికెన్ విత్ స్కిన్	264
చికెన్ స్కిన్‌లెస్	274

నెక్ కోడిగుడ్ల ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 560



విజయవాడ	వెంకటేశ్వరప్యాలెస్	మచిలీపట్నం	సిరికృష్ణ
విజయవాడ	జి3 రాజ్ యువరాజ్	మచిలీపట్నం	వరం PVR INOX
విజయవాడ	ఊర్వశి INOX	గుడివాడ	జి3 సింధూర
ఎంజిరోడ్	లైలా INOX	కైకలూరు	జి3 విజయలక్ష్మి
లబ్బీపేట	పీవీపి సినీపోలిస్	బంటుమిల్లి	శ్రీదుర్గామహల్
లబ్బీపేట	పివిఆర్‌సినిమాస్	మానికొండ	వెంకటేశ్వర
బెంజిసర్కిల్	క్యాపిటల్ సినిమాస్	హనుమాన్‌జంక్షన్	కృష్ణాటాకీస్
పటమట	LEPL INOX	నూజివీడు	సత్యనారాయణ
అశోక్‌నగర్	పవర్‌సినీపోలిస్	ఇబ్రహీంపట్నం	బాలాజీ ఐకానియా
వన్‌టౌన్	సౌమ్య	కొండపల్లి	శివకృష్ణ
భవానీపురం	స్వాతి	కంచికచర్ల	పివిఆర్ సినీప్లెక్స్
పాయకాపురం	తారాస్క్రీన్స్	నందిగామ	జి3 మయూరి
గుణదల	రామ్ సినిమాస్	జగ్గయ్యపేట	జి3 కమల
కానూరు	శ్రీవిజయలక్ష్మి	వత్సవాయి	వెంకటేశ్వర
పోరంకి	బాలాజీసినివిల్లా	మైలవరం	సంఘమిత్ర
పోరంకి	వెంకటకృష్ణ	తిరువూరు	న్యూప్యాలెస్
కంకిపాడు	శ్రీరామచంద్ర	విస్సన్నపేట	శ్రీరామ్
ఉయ్యూరు	జి3 శ్రీనివాస	గంపలగూడెం	రామమోహన్
కూచిపూడి	సత్యసాయి		

GK PRODUCTION SOLUTIONS (P) LTD release









బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడిగా కేవీఆర్ కిషోర్

గన్నవరం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ పరిషత్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కేవీఆర్ కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని కేసరపల్లి శివారు దుర్గాపురంలోని శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో బ్రాహ్మణ పరిషత్ కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ, బ్రాహ్మణ పరిషత్ బలోపేతానికి, బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా పన్యారం కృష్ణమూర్తి, నాదిండ్ల మోహన్, ఉపాధ్యక్షులుగా గూడూరు వెంకట హనుమంతురావును ఎన్నుకున్నారు.

లోకల్ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సుంకర

కానూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): తాడిగడప మున్సిపాలిటీ లోకల్ మున్సిప ల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది సుంకర వెంకట సురేష్ నియమితులయ్యారని మున్సిపల్ కమిషనర్ షేక్ నజీర్ చెప్పారు. ఆదివారం ఆయన విలేఖరు లతో మాట్లాడుతూ, ఈయన మూడేళ్లపాటు లోకల్ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పదవిలో కొనసాగుతారన్నారు. మున్సిపా లిటీలో లోకల్‌గా ఎదురయ్యే న్యాయ సమస్యలను కోర్టుల ద్వారా పరిష్కారిస్తారని పేర్కొన్నారు.













లోతట్టు ప్రాంతాలు జలమయం

గన్నవరం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అంతర్గత మట్టి రోడ్లు బురదకయ్యగా మారాయి. గన్నవరం-ఆగిరిపల్లి రహదారి బీబీగూడెం దగ్గర నీళ్ల నిలిచాయి. రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం నీరు వాహనాలు వెళ్లేటప్పుడు పాదచారుల మీద పడుతున్నాయి. గన్నవరం, చిక్కవరం, తెంపల్లి, బల్లిపర్రు, వివిఎస్‌పురం కాలనీ తదితర గ్రామాల్లో రోడ్లు బురదకయ్యగా మారాయి.


విద్యుత్ అదాలత్ రేపు

ఉయ్యూరు : కన్స్యూమర్స్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం (సీజీఆ ర్ఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఈఈ బి.సుధాకర్ తెలిపారు. సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ ఎన్. విక్టర్ ఇమ్మానుయేల్, ఫార్మర్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, ఫోరం సభ్యులు, పాల్గొంటారని తెలిపారు.












వర్షంతో వణుకు

(5వ పేజీ తరువాయి)

వరికోతలు ప్రారంభించేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడి, నాలుగైదు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణశాఖ హెచ్చరికలతో రైతుల్లో ఆందో ళన నెలకొంది. వరినాట్లు వేసిన రెండు నెలల వ్యవధిలో వాతావరణం సహ కరించకపోవడంతో వరిపైరు అంతగా ఎదగలేదు. దీంతో రైతులు వరిపైరు ఎదుగుదల కోసం ఎరువులను పొలాల్లో మోతాదుకు మించి జల్లారు. దీంతో పైరు ఏపుగా ఎదిగింది. ప్రస్తుతం కంకిపాడు, ఉయ్యూరు. తోట్లవల్లూరు. పామర్రు, పెనమలూరు, మచిలీపట్నం, బంటుమిల్లి, పెడన, గూడూరు తదితర మండలాల్లో వరిపంట పాలు పోసుకునే దశలో, కోతకు సిద్ధంగా ఉంది. ఇలాంటి స్థితిలో భారీ వర్షాలకు తోడు బలమైన గాలులు వీస్తే వరి కంకులు బరువెక్కి పైరు నేలవాలిపోతుందనే భయం రైతులను వెంటాడు తోంది. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు కోస్తా తీరం వెంబడి భారీ వర్షాలు కురుస్తాయనే హెచ్చరికలతో రైతులు భయాందోళనలకు గురవుతున్నారు.











చంద్ర ప్రకాశం

(5వ పేజీ తరువాయి)

నిర్వహించిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ దీపావళి వేడుకలకు సీఎం చంద్రబాబు సతీసమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'విజయవాడలో ఉండేవాళ్ల ప్రపంచంలో బ్రహ్మాండంగా రాణిస్తున్నారు. మీతో పుట్టిన వాళ్ల పేదరికంలో ఉన్నారు. అలాంటి వారిని పీ4 బాధ్యతగా తీసుకోవాలి' అని విజ్ఞప్తి చేశారు. ఘంటసాల పవన్‌కుమార్ బృందం సమర్పించిన నరకాసుర వధ నృత్య రూపకాన్ని ఆసక్తిగా తిలకించారు. ఆ తర్వాత జరిగిన సభలో చంద్రబాబు జీఎస్టీ ప్రయోజనాల గురించి వివరించారు. ఫైర్ క్రాకర్స్ షోను ఆయన రిమోట్ నొక్కి ప్రారంభించారు. అనాథ పిల్లలతో కలిసి బాణసంచా వెలుగులను వీక్షించారు. తన సెల్‌ఫోన్‌తో బాణసంచా వెలుగు జిలుగులను వీడియో తీశారు.

బీసెంట్ రోడ్డులో సందడి చేసిన సీఎం

సీఎం చంద్రబాబు తన కాన్వాయ్‌పై బీసెంట్ రోడ్డులోకి వచ్చారు. కాన్వాయ్ దిగిన ఆయన నడుచుకుంటూ ముందుకు సాగారు. రోడ్డుకు రెండు వైపులా దుకాణాలలో షాపింగ్ చేస్తున్నవారు హర్షధ్వానాలు చేశారు. చంద్రబాబు అందరికీ అభివాదం చేస్తూ వీధి వ్యాపారుల దగ్గరకు వెళ్లారు. పలువురిని పలకరించి వారి వ్యాపారాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న పలు దుకాణాలకు కూడా చంద్రబాబు వెళ్లారు. జీఎస్టీ ప్రయోజనాల గురించి ఆరా తీశారు. షాపింగ్‌కు వచ్చిన వారు చంద్రబాబుతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. షాపింగ్‌కు వచ్చిన యువతులతో చంద్రబాబు మాట్లాడారు. పిల్లల్ని ఎత్తుకున్నారు. మట్టి దీపాల ప్రమిదలను పరిశీలించారు.

రాష్ట్రంలో ప్రతి రోజూ పండుగే : కేశినేని శివనాథ్

సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్ సభలో పాల్గొన్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం సమతుల్యంగా తీసుకువెళ్లే ముఖ్యమంత్రి ఉండటం వల్ల రాష్ట్రంలో ప్రతి రోజూ పండగగా ఉందన్నారు. ముఖ్యమంత్రి సహకారం, మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో విశాఖకు గూగుల్ రావటంతో వారం రోజుల ముందుగానే రాష్ట్రానికి దీపావళి వచ్చిందన్నారు. అత్యంత రద్దీగా ఉండే బీసెంటు రోడ్డులో జీఎస్టీ వ్యాపారులను పలకరించటం ఆనందంగా ఉందన్నారు. ఏపీలో వచ్చే మూడేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను స్థానిక యువతకు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామమోహన్, వసంత కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకి రక్తదానం గొప్పది: సీఐ



ఉయ్యూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : రక్తదానం చేస్తే మరొకరి ప్రాణం కాపాడిన వారమవుతామని, అన్నిదానాల్లోకి రక్తదానం గొప్పదని పమిడిముక్కల సీఐ చిట్టిబాబు అన్నారు. సామాజికవేత్త బొమ్మారెడ్డి వెంకటరెడ్డి జన్మదినం పురస్క రించుకుని బీవీఆర్‌యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల డైరెక్టర్ మాదల సూర్యశేఖర్‌తో కలసి ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో బీవీఆర్ అభిమాను లు, బీవీఆర్ యూత్ సభ్యులు, ఉత్సాహంగా పాల్గొనగా 112 మంది రక్తదానం చేశారు. పొట్లూరి గోపా లకృష్ణమూర్తి, బీవీఆర్‌యూత్ అధ్యక్షుడు శ్యామ్ రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



మల్లగుల్లాలు!

(5వ పేజీ తరువాయి)

పోసిన పన్నీరు చందాన అవుతుందని మోర్తు భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే మోర్తు ఆచితూచి స్పందిస్తోందని సమాచారం.

అసంపూర్తిగా 'ల్యాంకో ప్రాజెక్టుల' తరలింపు

కొండపల్లి ల్యాంకో ప్రాజెక్టులోని యూనిట్లు, భూమి, లైన్లను కొనుగోలు చేసిన కంపెనీలు ఆర్థిక ఇబ్బందులతో ఉన్న నేపథ్యంలో, వీటి తరలింపు కూడా అసంపూర్తిగా ఉంది. మరికొంత జాప్యం జరిగే పరిస్థితి కూడా కనిపిస్తోంది. దీనికి తోడు అనేక కోర్టు కేసులు కూడా ఉన్నాయి. ఇవన్నీ తేలటానికి మరింత జాప్యం అయ్యే అవకాశం కనిపిస్తోంది. మోర్తు ఆలోచన మంచిదే అయినప్పటికీ.. పైకారణాల వల్ల తన నిర్ణయం ప్రకటించే విషయంలో జాప్యం జరిగే పరిస్థితి నెలకొంది. ఇదే జరిగితే దాదాపుగా 98 శాతంపైగా పనులు పూర్తి చేసుకున్న పశ్చిమ బైపాస్ ప్యాకేజీ -3 పనులు పూర్తి కావటానికి మరికొంత కాలం పట్టే అవకాశం ఉంది.

మూతపడక ముందు చేసుకున్న ఒప్పందంతో తంటాలు!

విజయవాడ వెస్ట్ బైపాస్ వెంబడి ఉన్న కొండపల్లి ల్యాంకో పవర్ లైన్స్ అలైన్‌మెంట్‌ను మార్చేందుకు ఆ పవర్ ప్రాజెక్టు మూతపడక ముందు యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నారు. కాలక్రమంలో ల్యాంకో పవర్ ప్రాజెక్టు మూతపడింది. అప్పులవాళ్ల ట్రిబ్యునల్‌ను ఆశ్రయించటంతో.. లిక్విడేటర్ నియామకం జరిగింది. లిక్విడేటర్ నేతృత్వంలో మూడు యూనిట్లుగా విభజించి స్క్రాప్‌కు విక్రయించారు. మూడు వేర్వేరు కంపెనీలు వీటిని దక్కించుకున్నాయి. రిలయెన్స్ కంపెనీ ఒక యూనిట్‌ను దక్కించుకోగా, దానిని అది స్క్రాప్‌గా తరలించుకుపోయింది. రాధా టీఎంటీ అనే సంస్థ మరో యూనిట్‌తో పాటు, ప్లాంట్ ల్యాండ్‌ను దక్కించుకుంది. స్క్రాప్‌ను ఇంకా తరలించలేదు. మూడోది మయన్మార్‌కు చెందిన కంపెనీ. ఈ కంపెనీ మూడో యూనిట్, ల్యాంకో లైన్లను కొనుగోలు చేసింది. విజయవాడ బైపాస్ పనులు జరిగి ల్యాంకో లైన్ అలైన్‌మెంట్ మార్చేనాటికి ఆ కంపెనీ మూతపడి పైవన్నీ జరిగాయి. అయినప్పటికీ అలైన్‌మెంట్ మార్పు దిశగా అడుగులు వేయటంతో రైతులు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో ఈ వ్యవహారంలో జరిగిన తప్పులు వెలుగులోకి వచ్చాయి. ఒకసారి జరిగిన తప్పును మరోసారి పునరావృత్తం కానీయకూడదని మోర్తు కూడా భావిస్తోంది. ఈ కారణంగానే జాప్యం జరుగుతోందని సమాచారం.

బాణసంచా దుకాణాల్లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ



సనత్‌నగర్, కానూరులోని బాణసంచా దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ షేక్ నజీర్

కానూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : తాడిగడప మున్సిపల్ పరిధిలోని కానూరు, సనత్‌నగర్, అశోక్‌నగర్, పిన్నమనేని టీచర్లు కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బాణసంచా విక్రయ దుకాణాల్లో ఆదివారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో అగ్ని నిరోధక పరికరాలు, నీరు, ఇసుక తదితర పరికరాలు ఉన్నాయో, లేవో పరిశీలించారు. బాణ సంచా సామాన్లు విక్రయించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. దుకాణాల లైసెన్స్‌లను పరిశీలించారు. తనిఖీల్లో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డి. కిరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టపాసుల అమ్మకాలపై ముసురు

హనుమాన్‌జంక్షన్ : అధికారులు అనుమతి ఇచ్చిన వరుణుడు అనుమతి ఇవ్వలేదన్న చందంగా టపాసులు విక్రయాలు నిర్వహించే వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. బాపులపాడు మండలంలో దీపావళి మందుగుండు సామగ్రి విక్రయించే దుకాణాలకు వ్యాపారులు వారం రోజులుగా అధికారులు చుట్టూ తిరిగ్గా ఎట్టకేలకు శనివారం రాత్రి అనుమతి పొందారు. జంక్షన్‌లో 17 దుకాణాలకు అధికారులు అనుమతి ఇచ్చారు. నూజివీడు రోడ్డులోని శ్రీనివాసా థియేటర్ వద్ద దుకాణాలు ఏర్పాటు చేశారు. దీపావళి సోమవారం కావడంతో ఆదివారం దుకాణాలు ఏర్పాటు చేసి సోమవారం రాత్రి వరకు విక్రయించి సొమ్ము చేసుకోవాలని నిర్వాహకులు ఆశించారు. కాని వారి ఆశల్లో వరుణ దేవుడు శనివారం రాత్రి నుంచే నీళ్ల పోసాడు. ఆదివారం మధ్యాహ్నం వరకు ముసురు పట్టడంతో వ్యాపారాలు ఏలా సాగించాలా అన్న సందిగ్ధంతో పడిపోయారు. మధ్యాహ్నం నుంచి కాస్తా ఎండ రావడంతో వ్యాపారాలు సాగించడానికి పూనుకున్నారు.

నందీశ్వరుడికి పాలాభిషేకం

హనుమాన్‌జంక్షన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బాపులపాడు శ్రీశైల భ్రమ రాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో శనివారం రాత్రి శని త్రయోదశి పురస్కరించుకొని ఆలయంలోని నందీశ్వరుడి విగ్రహానికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామవేదం మారుతీశర్మ ఆధ్వర్యంలో నందీశ్వరుడికి పాలాభిషేకం వేడుకగా జరిపారు. ఆలయ కమిటీ చైర్మన్ గూడవల్లి చిన్నా, కమిటీసభ్యులు వీరమాచనేని నాగయ్య, కొల్లి వెంకట్రావు, తమిరి రమేష్, తదితరులు పర్యవేక్షించారు.

విరిగిన విద్యుత్ స్తంభాలు

గన్నవరం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలో శనివారం రాత్రి కురిసిన అధిక వర్షానికి విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. దీంతో విద్యుత్ శాఖకు రూ.1.70 లక్షలు నష్టం వాటిల్లినట్లు ఏఈ వెంకటరాజు తెలిపారు. కొత్తగూడెం నుంచి వీరపనేనిగూడెం సబ్ స్టేషన్‌కు వెళ్లే మెయిన్ లైన్ స్తంభాలు నాలుగు విరిగిపోగా మరో ఐదు కలిపి 9 స్తంభాలు కొత్తవి వేశారు. రాత్రి నుంచి పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు.

కానూరు కట్టపై నివాసితులకు న్యాయం చేస్తా

ఎమ్మెల్యే బోడె ప్రసాద్



కానూరు కట్టపై నివాసితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

కానూరు/ పెనమలూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : కానూరు కట్టపై నివాసం ఉండే ప్రతి ఒక్కరికీ నివాసయోగ్య మైన స్థలాం కేటాయిస్తామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన కానూరు కట్టపై నివాసం ఉండే వారిని కలిసి వారి బాగోగులను తెలుసుకొని మాట్లాడు తూ, కట్టమీద గృహాలను అధికార పార్టీ కూల్చివేసిందని ప్రతిపక్ష పార్టీచేసే ప్రచారంలో సత్యంలేదని, కూటమి ప్రభుత్వంలో ప్రతిఒక్కరికీ న్యాయం జరుగుతుందని, ప్రజాక్షేమమే కూటమి ప్రభుత్వ అంతిమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నేత దేవభక్తుని చక్రవర్తికి ధైర్యముంటే గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని, టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ భూమి లీజు ముగిసిపోయినా ఆ భూమిని సాగు చేస్తూ అనుభవిస్తున్న చక్రవర్తి ప్రజల బాగు గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అభివృద్ధి పనుల్లో పాలుపంచుకొంటున్న ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, పోలీసులతో చక్రవర్తి దురుసుగా ప్రవర్తించడం సరయిన పద్ధతి కాదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట కూటమి నేతలు అనమోలు ప్రభాకరరావు, యార్లగడ్డ సుచిత్ర, షేక్ బుజ్జి, రవికిరణ్ ఉన్నారు.





డీఏ ప్రకటించటం మంచి పరిణామం

సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘ నేతలు

గన్నవరం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ ప్రకటించటం మంచి పరిణామం అని, దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యల పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించటంపై ఏపీ ఎన్‌జీవోస్ అసోసియేషన్ గన్నవరం తాలూకా అధ్యక్షుడు వి.సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఆదివారం అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ఒక డీఏను నవంబరు నెల నుంచి మంజూరు చేయటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏపీ ఎన్జీవోస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ అలపర్తి విద్యాసాగర్‌కు అభినందనలు తెలిపారు. డి.రాంబాబు, శ్రీను, ఉమా మహేశ్వరరావు, సీహెచ్ ప్రసాద్, శ్రీనివాసరావు, సునీల్‌కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్‌జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.సాంబశివరావు



చినపులిపాక శ్మశాన వాటిక బాగుజేత

తోట్లవల్లూరు : ఎంతో కాలంగా ముళ్లచెట్లు, పిచ్చిమొక్కలతో అధ్వాన్నంగా తయారైన చినపులిపాక హిందూ, ఎస్సీల శ్మశాన వాటిక బాగుజేతకు కుమ్మమూరుకు చెందిన జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షుడు రామినేని కుటుంబయ్య ఆదివారం శ్రీకారం చుట్టారు. ఎక్సకవేటర్‌తో జంగిల్ క్లియరెన్స్ పనులను మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరామ్‌ప్రసాద్, సర్పంచ్ మూడే శివశంకర్ ప్రారంభించారు. ఇటీవల గ్రామస్థులు శ్మశాన వాటిక సమస్యను తన దృష్టికి తీసుకు రావటంతో బాగుజేత చేపట్టినట్టు కుటుంబయ్య తెలిపారు. మూడెకరాలకు పైగా ఉన్న ఈ శ్మశాన వాటిక బాగుజేతకు సుమారు రూ.2 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు మరీదు నాగేశ్వరరావు, ధర్మారావు తిరుపతయ్య, బెజవాడ వెంకటేశ్వరరావు, మార్గం శ్రీరామమూర్తి, పంచాయతీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.


శ్మశాన వాటిక బాగుజేత పనులను ప్రారంభిస్తున్న కుటుంబయ్య

గరికపర్రులో 112 మంది రక్తదానం

తోట్లవల్లూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : గరికపర్రులో బీవీఆర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరంలో 112 మంది రక్తదానం చేశారు. గరికపర్రు దత్తత తీసుకున్న బొమ్మారెడ్డి వెంకటరెడ్డి జన్మదినోత్సవం(22వ తేదీ) సందర్భంగా బీవీఆర్ యూత్ ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. సీఐ వై చిట్టిబాబు, విశ్వశాంతి విద్యా సంస్థల ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ మాదల సూర్యశేఖర్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 112 మంది రక్తదానం చేసినట్టు బీవీఆర్ యూత్ అధ్యక్షుడు శ్యామ్ తెలిపారు. అందరికీ సర్టిఫికెట్లు అందించారు. మాజీ సర్పంచ్ పొట్లూరి గోపాలకృష్ణ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న కానిస్టేబుల్

టపాసులు కాల్చడం పర్యావరణానికి హానికరం

గుడివాడ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : టపాసులు కాల్చడం వల్ల శబ్ద, వాయు కాలుష్యం ఏర్పడుతుందని, టపాసులు మానేసి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ రవీంద్రబాబు అన్నారు. ఆదివారం స్థానిక గౌరీశంకరపురంలోని ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 అండ్ 2 ఆధ్వర్యంలో దీపావళి సందర్భంగా టపాసులు కాల్చడం మానేసి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు



ఉచిత వైద్యశిబిరం

గుడ్లవల్లేరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మధుమేహవ్యాధి చికిత్సా శిబిరం నిర్వహించారు. 120 మంది రోగులకు ఉచితంగా రక్తపరీక్షలు, రక్తపోటు పరీక్షలు నిర్వహించారు. గుడివాడకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రజని రోగులను పరీక్షించారు. వారికి 15 రోజులకు సరిపడు మందులను ఉచితంగా పంపిణీ చేశారు.శిబిరానికి గంగాధరరావు, రామకృష్ణ బాపయ్య చౌదరిలు దాతలుగా వ్యవహరించారు.

కొండాలమ్మకు పొంగళ్లు

గుడ్లవల్లేరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : వేమవరం కొండాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. ఈ ఆదివారం 10 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారని ఆలయ ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. భక్తులు అమ్మవారికి పాల పొంగళ్లు వండి సమర్పించి, తమ మొక్కులు చెల్లించుకొన్నారు.

భార్గవ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

గుడివాడ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం మోపిదేవి గురుకుల పాఠశాల బీసీ వసతిగృహం విద్యార్థి భార్గవ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సుందరయ్యభవన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ పచ్చకామెర్లు, మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు వసతి గృహ విద్యార్థులకు ప్రబలే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఎలాంటి వైద్య పరీక్షలు నిర్వహించలేదని ఆరోపించారు.

నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు


వెనిగండ్ల రాము

గుడివాడ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : దీపావళిని చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా నిర్వహిస్తారని, నియోజకవర్గ ప్రజల్లో ఈ దీపావళి నూతన విజయాలను అందించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదివారం ఒక ప్రకటనలో దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల ఆకాంక్షించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	137, 146, 157
చికెన్ విత్ స్కిన్	264
చికెన్ స్కిన్‌లెస్	274

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 560




గుడ్లవల్లేరులో వర్షంలో ఖాళీగా ఉన్న టపాసుల దుకాణాలు

అకాల వర్షంతో దుకాణాదారులు డీలా

పామర్రు,అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): పామర్రు మండలంలో ఆదివారం కురిసిన అకాల వర్షానికి దీపావళి బాణసంచా దుకాణాదారులపై ఆ ప్రభావం పడింది కొనుగోలు దారులు రాకవారు డీలా పడ్డారు. వర్షానికి దుకాణాల వద్దకు ఎవరు రాకపోవడం పట్ల పామర్రు పరిధిలో ఏర్పాటు చేసిన దుకాణాదారులు లబోదిబోమంటున్నారు. **గుడ్లవల్లేరు:** ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ కురిసిన వర్షం కారణంగా దీపావళి మందుగుండు సామగ్రి దుకాణాలు టపాసులు కొనేవారులేక వెలవెలబోయాయి. **కూచిపూడి :** బాణసంచా విక్రయాలకు రెండు రోజులైన ఆది, సోమవారాల్లో మాత్రమే అనుమతులు లభించటంతో లైసెన్సుదారుల పరిస్థితి అయోమయంగా మారింది వాతావరణం అనుకూలంగా లేకపోవటంతో కొనుగోలుదారులు సైతం ఆసక్తి చూపలేకపోతున్నారు.



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు



పామర్రు,అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): జమిగోల్వేపల్లిలో అనారోగ్య బాధితురాలైన రాయవరపు ప్రమీలకు ముఖ్యమంత్రి సహాయనిధినుంచి మంజూరైన రూ.30,395 నగదుచెక్కును ఆదివారం వారి ఇంటివద్దకు చేరుకుని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అందజేశారు. ఎంపీటీసీ యేర్నినేని అరవిందబాబు పాల్గొన్నారు.






మాట్లాడుతున్న ఎన్జీవో నేతలు

ఉద్యోగులకు డీఏ పెంపుపై ఎన్జీవోల హర్షం

పామర్రు,అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు డీఏ బకాయిల్లో ఒకనెల దీపావళి పర్వదిన కానుకగా అందించడం ఆనందంగా ఉందని పామర్రు తాలుకా ఎన్జీవో సంఘనేతలు ఆదివారం హర్షం వ్యక్తంచేశారు. అదేవిధంగా 2024 నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానం అమలు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచిన రాష్ట్ర ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు అనపర్తి విద్యాసాగర్, కార్యదర్శి రమణకు ప్రత్యేక ధన్యవాదాలు ప్రకటించారు. పామర్రు తాలుకా యూనిట్ ఎన్జీవో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు నగేష్‌బాబు, ఏ.రాము పాల్గొన్నారు. **పెదపారుపూడి:** ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగుల డీఏ పెంచడం హర్షించదగ్గ విషయమని ఎన్‌జీవోస్ నేతలు నగేష్ బాబు, కార్యదర్శి ఏ.రాము పేర్కొన్నారు. **గుడివాడ :** ప్రభుత్వ ఉద్యోగుల చిరకాల కోర్కైన డీఏను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం పట్ల ఎన్‌జీవోస్ అసోసియేషన్ గుడివాడ తాలుకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు కె.పి రావు, జి.రాజేంద్రప్రసాద్‌లు హర్షం వ్యక్తం చేశారు.










సీఐ సుభాకర్‌ను అభినందిస్తున్న డీఎస్పీ ధీరజ్ వినీల్

సీఐ సుభాకర్‌కు నగదు రివార్డు

పామర్రు,అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): ఉండ్రపూడి గ్రామంలో 2024 ఏడాదిలో డబ్బులు అడిగితే ఇవ్వలేదనే కారణంతో రైతు మురారి దామోదర్‌ను కొట్టిచంపిన కేసులో ముద్దాయి అయిన జార్ఖండ్‌కు చెందిన సింగరాయ్ షిండ్‌ను అనాడు అదుపులోకి తీసుకుని కేసునమోదు సిఐ వి.సుభాకర్ ముద్దాయిని కోర్టుకు హాజరుపర్చారు. అప్పటినుంచి విచారణ జరుగుతున్నా సమయంలో ముద్దాయి షిండేపై నేరం రుజువు కావడంతో ఇటీవలే న్యాయమూర్తి ముద్దాయికి ఇదేళ్ల జైలు శిక్షను విధించారు. సంబంధిత కేసు కోర్టులో వీగిపోకుండా చాకచక్యంగా వ్యవహరించి నిందితుడు హతుడైన దామోదర్‌పై దాడికి పాల్పడే సమయంలో ప్రత్యక్ష సాక్షులకు ప్రత్యేక రక్షణ కల్పించడంతో మంచి నైపుణ్యత కనబరిచిన సీఐకి గుడివాడ డీఎస్పీ దీరజ్ వినీల్ పామర్రు సేషన్లో అభినందించి నగదు రివార్డును అందించి సత్కరించారు.







బాణసంచా దుకాణాల తనిఖీ

గుడివాడ రూరల్: మందుగుండు సామగ్రిని విక్రయించే షాపుల యజమానులు జాగ్రత్తగా అమ్ముకోవాలని ఎస్సై చంటి బాబు అన్నారు. ఆదివారం మల్లాయిపాలెంలో ఉన్న మందుగుండు సామగ్రి షాపులను ఎస్సై చంటిబాబు పోలీసు సిబ్బందితో పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సక్రమంగా ఉందా? లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





మండలి వెంకట కృష్ణారావుకు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు నివాళి



మండలి వెంకట కృష్ణారావు విగ్రహం వద్ద ఘట్టమనేని శేషగిరిరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలి వెంకట కృష్ణారావు(ఎంవీకే) శత జయంతి ఉత్సవాల్లో భాగంగా అవనిగడ్డలోని ఎంవీకే విగ్రహానికి ఆదివారం సినీ నిర్మాత, సూపర్‌స్టార్ కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఘనంగా నివాళులర్పించారు. దివిసీమ ఉప్పెన సమయంలో మండలి వెంకట కృష్ణారావు చేసిన సేవలను ఆయన కొనియాడారు. సూపర్‌స్టార్ కృష్ణ దివిసీమ ఉప్పెన సమయంలో చేయూత అందించారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఘట్టమనేని ఆదిశేషగిరిరావును ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. మండలి వెంకట్రామ్, శీలం అశ్విన్ కుమార్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కూటమి నేతలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

DISTANCE EDUCATION

శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA ✆ **99493 08940**

AJB-235770

నవయుగ ట్రస్ట్

నవయుగ ట్రస్ట్ వారిచే కృత్రిమ అవయవములు 50% రాయితీతో అమర్చబడును. మోకాలి క్రింద వరకు 7,000/- మోకాలిపైన 25,000/-. ఖరీదు 1-11-25 నుండి 31-12-25 వరకు అమర్చబడును. డాక్టర్ జి. వెంకట్రావు, 2వ లైను, సుబ్బారావు కాలనీ, విజయవాడ-8, సెల్: **76800 24648**

AJB-235842

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు. చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

GST 5%

REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

రూ॥ 220/- కలర్ 30% EXTRA

మచిలీపట్నం: 99854 11610, గుడివాడ: 99854 09737, చల్లపల్లి: 99854 11331, మైలవరం: 99854 00421, నందిగామ: 99854 11620, నూజివీడు: 99854 02464, తిరువూరు: 99854 09207, ఉయ్యూరు, పామర్రు: 99854 09737

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	137, 146, 157
చికెన్ విత్ స్కిన్	264
చికెన్ స్కిన్‌లెస్	274

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 560



అభివృద్ధి నిరోధకుడు పేర్ని నాని

● టీడీపీ నాయకుల ఆగ్రహం

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మాజీ మంత్రి పేర్ని నాని జీర్ణించుకోలేక మంత్రి కొల్లు రవీంద్రపై అవాకులు చవాకులు పేలుతున్నారని, పేర్ని అభివృద్ధి నిరోధకుడని టీడీపీ నియోజకవర్గ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొల్లు రవీంద్రపై పేర్ని నాని చేసిన ఆరోపణలను ఆదివారం టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నాయకులు ఖండించారు. 2011లో పేర్ని నానీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తయారు చేసిన మాస్టర్ ప్లాన్ ప్రకారమే రోడ్ల విస్తరణకు అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. కొల్లు రవీంద్ర ఆస్తులపై మాట్లాడుతున్న పేర్ని నానీకి వేల కోట్ల ఆస్తులు ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాలన్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్ కుంచెనాని, మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, టీడీపీ నగర అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, మాజీ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల కాంతారావు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు

● పేర్ని నానీపై గోపీచంద్ ఆగ్రహం

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధిని చూసి ఓర్వలేని మాజీ మంత్రి పేర్ని నానీ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి పి.వి.ఫణికుమార్ ధ్వజమెత్తారు. ఆదివారం శిడింబి అగ్రహారంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమలు చూసి జీర్ణించుకోలేక పేర్ని నానీ, వైసీపీ నాయకులు అసత్యప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పేర్ని నానీ అభివృద్ధికి అడ్డుపడుతూ కల్లబొల్లి మాటలతో ప్రెస్‌మీట్లు పెట్టడం సిగ్గుచేటన్నారు.

ప్రభుత్వానికి ఎన్జీవో నేతల కృతజ్ఞతలు

అవనిగడ్డ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా ఒక డీఏ విడుదల చేసిన కూటమి ప్రభుత్వానికి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ దివి యూనిట్ కృతజ్ఞతలు తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ చర్చించి పలు సమస్యల పరిష్కారానికి ఒప్పించిందని, ఇది ఉద్యమానికి దక్కిన ఫలితమని వారు అన్నారు. అసోసియేషన్ ముఖ్యులు బి.రాజేంద్రకుమార్, దివి యూనిట్ అధ్యక్షుడు ఎస్.సురేష్, సభ్యులు ఎ.మస్తాన్, ఆర్.బాల, సీహెచ్ అమరావతి పాల్గొన్నారు.



టెక్.. క్రాకర్స్

- ఆధునిక టెక్నాలజీని పోలిన టపాసులు
- ఆండ్రాయిడ్ సిసింద్రీలు, డ్రోన్ టపాసులు హెలికాప్టర్ తారాజువ్వలు, లాఫింగ్ బుద్ధా మతాబులు
- చిన్నారులు, యువత మనసు దోచే రాకెట్ చిచ్చుబుడ్డీలు, ఫైర్ గన్‌లు
- మార్కెట్‌కు పరిచయమైన సరికొత్త టపాకులు







ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీ: స్మార్ట్ ఫోన్‌కు మాత్రమే పరిమితమైన ఆండ్రాయిడ్ ఈ దీపావళికి వెలుగులు నింపనుంది. గాలిలో ఎగిరి వీడియో షూట్ చేసే డ్రోన్‌లు ఆకాశం నుంచి కాంతిని విరజిమ్మేందుకు సిద్ధమైంది. హెలికాప్టర్ సౌండ్ చేస్తూ ఆకాశానికి రంగులద్దే తారాజువ్వలు ఈ దీపావళికి సందడి చేయనున్నాయి. నేటి కాలంలో టెక్నాలజీని, వినోదాన్ని అందించే ప్రతి యూనిట్, వస్తువు దీపావళి టపాకులు రూపాన్ని సంతరించుకుంది. మారుతున్న జీవన శైలి, దినదినాభివృద్ధి చెందుతున్న సాంకేతికతను క్రాకర్స్ తయారీదారులు అందిపుచ్చుకున్నారు. యువత, చిన్నారుల అభిరుచికి అనుగుణంగా బాణాసంచాను సిద్ధం చేశారు. పాతతరానికి పరిచయమైన మందుగుండు సామగ్రితో పాటు, నేటితరం ఆలోచనా విధానికి అనువైన టపాసులను ఈ దీపావళికి మార్కెట్‌లోకి చేరింది.

దీపావళి పండుగకు కళను తీసుకొచ్చే క్రాకర్స్ దుకాణాలు నగరంలో పలుచోట్ల ఏర్పాటయ్యాయి. లబ్బీపేటలోని వజ్రా గ్రౌండ్స్, సెంట్రల్ నియోజకవర్గంలోని ఘంటసాల సంగీత కళాశాల, సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియం, పశ్చిమ నియోజకవర్గంలోని ఆర్టీసీ వర్క్‌షాప్ ప్రాంగణాల్లో రిటైల్ దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఆయా ప్రాంతాల్లో ఆదివారం ఉదయమే ఏర్పాటైన దుకాణాల వద్ద ప్రజల తాకిడి మొదలైంది. వీటితో పాటు భవానీపురం, గొల్లపూడి ప్రాంతాల్లోని హోల్ సేల్ షాపుల్లోనూ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

ఆదునిక సాంకేతికతకు దీపావళి రంగులు

నేటితరం మనసుకు హత్తుకునేలా ఈ ఏడాది మార్కెట్‌లోకి కొత్తగా బాణా సంచా చేరింది. మారుతున్న కాలానికి అనుగుణంగా ముందుగుండు సామగ్రిని తయారు చేయడంలో నిష్ణాతులైన తయారీదారులు ఈ ఏడాది సాంకేతిక నమూనాలను రంగంలోకి దింపి ప్రజలను ఆకర్షిస్తున్నారు. నేటి సమాజానికి అవసరమైన వస్తువుల జాబితాలో చేరిన డ్రోన్ ఆకారం మందుగుండు సామగ్రి బాణాసంచా దుకాణాల్లో కనిపిస్తుంది. డ్రోన్ ఆకారంలో పైకి ఎగురుతూ వెలుగు విరజిమ్మేలా తయారు చేశారు. ఇదే సాంకేతికతనే హెలికాప్టర్ ముందుగుండు సామగ్రికి వాడారు. గృహాల్లోనూ, వ్యాపార సముదాయాల్లో కనిపించే లాఫింగ్ బుద్ధా సైతం టపాకుల అట్టపెట్టెలపైకి ఎక్కాడు. ఈ బాణా సంచా వెలిగించగానే లాఫింగ్ బుద్ధా వలే నవ్వుకుంటూ ఎగిరెగిరి పడుతుందని దుకాణం యజమానులు చెబుతున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డాలర్ ఆకారంలోనూ బాణాసంచా ఉంది. పాప్‌కార్న్ ఆకారంలో వెలుగులు జిమ్మే పాప్‌కార్న్ క్రాకర్స్, సూర్య వెలుగుల వలే ఉండే సన్‌డ్రాప్ చిచ్చుబుడ్డీలు, స్నాప్ అప్ తారాజువ్వలు, బెంజ్ 5000 వాలా, రెడ్‌ఫోర్ట్ 1000 వాలా, చిన్నారులను ఆశ్చర్యానికి గురి చేసే మ్యాజిక్ గన్స్, ఏమోజీని పోలి ఉండే తారాజువ్వలు, సింహా గన్స్, కార్ ఫైర్ వర్క్స్, క్రేజీ వీల్స్ భూ చక్రాలు, ధూమ్‌ధామ్ చిచ్చుబుడ్డీలు ఈ దీపావళికి సందడి చేయనున్నాయి. ప్రస్తుతం ఉన్న రిటైల్ దుకాణాల్లో వీటిపైకే చిన్నారులు, యువత కళ్లు పడుతున్నాయి.







కృష్ణాతీరంలో వెలుగు జిలుగులు

దీపావళి పండుగలో భాగంగా ఆదివారం సీఎం చంద్రబాబు నగరంలోని పున్నమిఘాట్‌లో దీపావళి వేడుకలను ప్రారంభించారు. ఘాట్‌లో ఏర్పాటుచేసిన మందుగుండును ఆయన రిమోట్ కంట్రోల్ సాయంతో వెలిగించి ప్రారంభించారు. మందుగుండు పేలుళ్లతో పున్నమిఘాట్ రంగులతికించుకుంది. ఘాట్‌లో రంగుల కలబోత, క్రాకర్ల శబ్దంతో విజయవాడ నగరం నిర్మానుష్యాన్ని వీడినట్టు ఒక్కసారిగా నదీతీరాన వెలుగులు విరజిమ్మాయి.

- భవానీపురంలో ఘనంగా దీపావళి వేడుకలు
- కృష్ణమ్మ తీరాన బాణాసంచా
- భారీగా తరలివచ్చిన జనం

విద్యాధరపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక భవానీపురం పున్నమీఘాట్‌లో దీపావళి వేడుకలను సొసైటీ ఫర్ వైబ్రాంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు దీపావళి పండుగ విశిష్టతను వివరించారు. మంత్రి కొల్లు రవీంద్ర, సొసైటీ ఫర్ వైబ్రాంట్ సభ్యుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, వసంత కృష్ణ ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావ్, రాష్ట్ర జీఎస్టీ కమిషనర్ అహ్మద్ బాబు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జీ లక్ష్మీశ, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, కార్పొరేషన్ చైర్మన్లు, సొసైటీ ఫర్ వైబ్రాంట్ సభ్యుడు ముత్తవరపు మురళీకృష్ణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు నాగుల్ మీరా, గన్నే ప్రసాద్ (అన్న), టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్, పలువురు పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

దీపావళి వేడుకలను పురస్కరించుకుని కళాకారులు నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నరకాసుర వధ, సాంస్కృతిక సంగీత విభావరి నిర్వహించిన కళాకారులను సీఎం చంద్రబాబు అభినందించారు. కళాకారులు ఆయనతో కలిసి ఫొటో దిగారు.



వేడుకలను ప్రారంభించిన సీఎం

పున్నమీఘాట్‌లో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం సీఎం చంద్రబాబు దంపతులు అనాథ పిల్లలతో కలిసి బాణాసంచా కాల్చి దీపావళి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారితో కొద్దిసేపు మాట్లాడారు. వివిధ రంగుల బాణాంసంచా వెలుగులతో పున్నమీఘాట్ ప్రకాశించింది. పెద్ద ఎత్తున జనం తరలి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన సెల్‌ఫోన్‌లో పున్నమీఘాట్‌లో బాణాసంచా వెలుగులను చిత్రీకరించారు. కొందరు బాణాసంచా కాంతులను సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. మరికొందరు సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. జనం పెద్ద ఎత్తున తరలి రావటంతో పున్నమీఘాట్‌లో పండుగ వాతావరణం కనిపించింది. ఏడీసీపీ గుణ్ణం రామకృష్ణ పర్యవేక్షణలో పోలీసు అధికారులు ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తగా భద్రతా చర్యలు చేపట్టారు.

స్టాల్స్‌కు అందిన అభినందన అవార్డులు

విజయవాడ కల్చరల్: దీపావళి ప్రారంభ కార్యక్రమంలో విజయవాడ ఉత్సవ్‌లో నిర్వహించిన స్టాల్స్‌కు మూడు విభాగాల్లో సీఎం చంద్రబాబు చేతులు మీదుగా ఆదివారం అవార్డులు ఇచ్చారు. బెస్ట్ స్పాన్సర్ అవార్డు స్టాల్ నెం-35 (రామ్‌కో సిమెంట్స్, శ్రీనివాస వర్మ), మోస్ట్‌సేల్స్ చేసిన స్టాల్‌గా స్టాల్ నెం.46 (రమాక్లాత్ స్టోర్, రాము), పాపులర్ స్టాల్‌గా స్టాల్ నెం-50 (వాక్య స్టాల్, చాణిక్య) విభాగాల్లో అవార్డులు పొందారు.





మహాలక్ష్మీయాగం నిర్వహిస్తున్న ఈవో శీనానాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ దంపతులు

దుర్గగుడిలో ఘనంగా మహాలక్ష్మీయాగం

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ ధనత్రయోదశిని పురస్కరించుకుని ఆదివారం దుర్గగుడిలో ప్రత్యేక ఆధ్యాత్మిక శోభతో మహాలక్ష్మీయాగం నిర్వహించారు. స్థానాచార్యుడు విష్ణుబొట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు, అర్చకులు, వేదపండితులు వేదోక్త, శాస్త్రోక్త విధానంగా మంత్రానుష్ఠానపరంగా మహాలక్ష్మీ దేవికి అర్చనలు చేశారు. ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ దంపతులు, ఈవో వీకే శీనానాయక్ దంపతులు పాల్గొన్నారు. మహాలక్ష్మీదేవికి, పూలు, పండ్లు, సుగంధ పరిమళ ద్రవ్యాలను సమర్పించారు. అమ్మవారికి మహాప్రీతికరమైన ఎర్రకలువపూలు, చామంతులతో అర్చనలు చేశారు. లోకోపకారం, సకలజన శ్రేయస్సు కోరుతూ ఇష్టకామ్యసిద్ధి కలగాలని చెబుతూ ఈతిబాధలు లేకుండా కాపాడాలని కోరుతూ మహాలక్ష్మీ యాగంలో వేదోక్తంగా శాస్త్రసమ్మతంగా సమిధలు, పూలు సమర్పించారు. యాగ సమాప్తికి సూచనగా పూర్ణాహుతి నిర్వహించారు. సిబ్బంది, అధికారులు, భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రధాన ఆలయం వెలుపల కుడ్యాలలోని అష్టలక్ష్మీలకు అలంకారం, అర్చన చేశారు. ధనత్రయోదశినాడు మహాలక్ష్మీదేవిని కొలవటం సంప్రదాయంగా వస్తోంది.

భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. కొందరు భక్తులు మొక్కుబడుల మేరకు అమ్మవారికి తలనీలాలు సమర్పించుకుని, కృష్ణానదిలో పవిత్ర స్నానాలు చేసి దర్శనానికి కొండపైకి చేరుకున్నారు. అక్కడి క్యూలైన్లలో చేరి అమ్మవారి కరుణ కోరుతూ ఆర్తితో దుర్గమ్మను దర్శించుకున్నారు. కొంతమంది భక్తులు పొంగళ్లు సమర్పించారు. వివిధ ఆర్జిత సేవల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం శీఘ్రంగా జరిగేందుకు ఈవో శీనానాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, అధికారులు, సిబ్బంది ముందస్తు ప్రణాళిక ప్రకారం క్యూలైన్లలో భక్తులను నియంత్రించారు. భక్తుల రద్దీని పురస్కరించుకుని తాగునీరు, ఉచిత ప్రసాదం, అన్నప్రసాదం సత్వరం అందేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.







ఉద్యోగుల డిమాండ్లపై

సీఎం స్పందన హర్షణీయం

- ఏపీ ఎన్జీవోల అసోసియేషన్




మచిలీపట్నం టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించడంపై ఏపీ ఎన్జీవోల అసోసియేషన్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. దీపావళి కానుకగా నవంబరు నుంచి ఒక డీఏను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్‌కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్సు విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని సీఎం ప్రకటించడంపై ఏపీ ఎన్జీవోల ఏపీ జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. దాదాపు ఐదేళ్ల తరువాత స్నేహపూర్వకమైన చర్చలు జరగడం సంతోషదాయకమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణకు ఉద్యోగ సంఘాల తరపున అభినందనలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఆకూరి శ్రీనివాసరావు, కార్యదర్శి ఏ వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉల్లి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం రమేష్, ఎం రజని, మచిలీపట్నం తాలూకా అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మణరావు, కార్యదర్శి సీహెచ్ లక్ష్మీ శ్రీనివాస్, సభ్యులు చెన్న కేశవ, తోట నాగభూషణం, బాబారామ్‌మోహన్, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారుల దీపావళి శుభాకాంక్షలు

ప్రమాదాలకు తావులేని ప్రశాంతమైన వాతావరణంలో ఆనందంగా ప్రజలు తమ కుటుంబ సభ్యులతో దీపావళి పండుగను జరుపుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మాజీ ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆకాంక్షించారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాలను, సంతోషాలను, కొత్త కాంతులను తీసుకురావాలన్నారు.

అద్దంకి నాంచారమ్మ సన్నిధిలో నిర్మాత ఆదిశేషగిరిరావు



కోడూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విశ్వనాథపల్లి గ్రామంలో కృష్ణానది తీరాన కొలువైన అద్దంకి నాంచారమ్మ అమ్మవారిని సూపర్ స్టార్ కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఆదివారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. అర్చకులు, దేవదాయశాఖ అధికారిణి జయశ్రీ పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులను తీర్చుకున్నారు. శేషగిరిరావు కుటుంబసభ్యులను దుశ్శాలువాతో సిబ్బంది, గ్రామపెద్దలు ఘనంగా సత్కరించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అమ్మవారి విశిష్టతను వారికి వివరించారు.

తిరువూరు

తిరుగుబాటు

- ఎమ్మెల్యే కొలికలపూడి సంచలన వ్యాఖ్యలు
- ఎంపీ చిన్ని లక్ష్యంగా విమర్శలు
- డబ్బులకు పదవులు అమ్ముకుంటున్నారని ఆరోపణ

ఆంధ్రజ్యోతి - విజయవాడ: తిరువూరు ఎమ్మెల్యే మరోసారి వివాదానికి తెర తీశారు. ఈసారి ఎంపీ కేశినేని చిన్నితోపాటు, ఆయన కార్యాలయాన్ని టార్గెట్ చేశారు. నియోజకవర్గంలో గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలోని పార్టీ పదవులన్నీ ఎంపీ కార్యాలయంలోనే డబ్బులు తీసుకుని ఎంపిక చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఇసుక, మైనింగ్, రేషన్ మాఫియాను నడిపేది ఎంపీ కార్యాలయంలోని సిబ్బందేనని, వీటన్నింటిపై ఈనెల 24న టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి ఫిర్యాదు చేయబోతున్నట్టు ప్రకటించారు. మరోసారి తన వ్యాఖ్యలతో కొలికపూడి టీడీపీలో కొత్త దుమారాన్ని రేపడం సర్వత్రా చర్చనీయాశంగా మారింది. ఇప్పటికే అనేకసార్లు పార్టీలో అంతర్గత విభేదాలపై నోరు పారేసుకోవడంతో పాటు, తరచూ పార్టీ నేతలపైనే విమర్శలు చేయడంతో నియోజకవర్గంలో విభేదాలు రచ్చకెక్కాయి. దీనిపై అధిష్ఠానం జోక్యం చేసుకుని కొలికపూడితోపాటు, ఆయన వ్యతిరేక వర్గాన్ని పిలిపించి మాట్లాడి వివాదం సద్దుమణిగేలా చర్యలు తీసుకుంది. పలుమార్లు టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందు కొలకపూడి హాజరై నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై వివరణ ఇచ్చుకున్నారు. కొంత కాలంగా సైలెంట్‌గా తన పని తాను చేసుకుంటూ ముందుకు వెళుతున్న కొలికపూడి తాజాగా ఎంపీని లక్ష్యంగా చేసుకుని సంచలన వ్యాఖ్యలు చేశారు. శివనాథ్‌తో పాటు, ఆయన కార్యాలయ సిబ్బంది తన నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలకు తెర తీశారని, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో రెండు వర్గాలుగా ఏర్పడేందుకు కారణమయ్యాయని ఆరోపించారు. పార్టీలో పనిచేసే వారికి పదవులివ్వకుండా ఎంపీ కార్యాలయంలో డబ్బులు తీసుకుని పార్టీ పదవులు జాబితా సిద్ధం చేసుకుని, వారికే పదవులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. శనివారం రాత్రి తిరువూరు మండలం జీ కొత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే కొలికపూడి పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్‌పై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా దుమారాన్ని రేపాయి. పార్టీలో పనిచేసిన వారికి పదవులు ఇవ్వకుండా ఎంపీ కార్యాలయంలో పార్టీ పదవుల జాబితా తయారు చేశారని, తిరువూరు పట్టణం, గ్రామాల్లో రేషన్, గ్రావెల్, ఇసుక మాఫియా నడిపేది ఎంపీ కార్యాలయంలో పని చేసేవారేనని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పార్టీలో రెండు గ్రూపులు ఏర్పాటు చేశారని, విభజించి. విభేదాలు సృష్టించడంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఆయన కార్యాలయ సిబ్బంది పాత్ర ఉందని కొలికపూడి దుమ్మెత్తిపోశారు. గ్రామాల్లో టీడీపీ కార్యకర్తలను ఎవరు రెచ్చకొట్టినా రెచ్చిపోవద్దని, ఈనెల 24న రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి అన్ని విషయాలు చెబుదామన్నారు.

వర్షంతో వణుకు

(5వ పేజీ తరువాయి)

వరికోతలు ప్రారంభిం చేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడి, నాలుగైదు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణశాఖ హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన నెలకొంది. వరినాట్లు వేసిన రెండు నెలల వ్యవధిలో వాతావరణం సహకరించకపోవడంతో వరిపైరు అంతగా ఎదగలేదు. దీంతో రైతులు వరిపైరు ఎదుగుదల కోసం ఎరువులను పొలాల్లో మోతాదుకు మించి జల్లారు. దీంతో పైరు ఏపుగా ఎదిగింది.

ప్రస్తుతం కంకిపాడు, ఉయ్యూరు, తోట్లవల్లూరు, పామర్రు, పెనమలూరు, మచిలీపట్నం, బంటుమిల్లి, పెడన, గూడూరు తదితర మండలాల్లో వరిపంట పాలుపోసుకునే దశలో, కోతకు సిద్ధంగా ఉంది. ఇలాంటి స్థితిలో భారీ వర్షాలకు తోడు బలమైన గాలులు వీస్తే వరికంకులు బరువెక్కి పైరు నేలవాలిపోతుందనే భయం రైతులను వెంటాడుతోంది. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు కోస్తా తీరం వెంబడి భారీ వర్షాలు కురుస్తాయనే హెచ్చరికలతో రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. భారీ వర్షాలు కురిస్తే పొలాల్లోనే నీరు నిలబడిన కారణంగా వరికోతలు ఆలస్యంగా ప్రారంభమవుతాయని రైతులు అంటున్నారు. యంత్రాల ద్వారా వరి కోతలు కోసినా ధాన్యం బయటకు తెచ్చుకునేందుకు ఇబ్బందులు పడాల్సి ఉంటుందని భావిస్తున్నారు.

మల్లగుల్లాలు!

(5వ పేజీ తరువాయి)

పోసిన పన్నీరు చందాన అవుతుందని మోర్తు భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే మోర్తు ఆచితూచి స్పందిస్తోందని సమాచారం.

అసంపూర్తిగా 'ల్యాంకో ప్రాజెక్టుల' తరలింపు

కొండపల్లి ల్యాంకో ప్రాజెక్టులోని యూనిట్లు, భూమి, లైన్లను కొనుగోలు చేసిన కంపెనీలు ఆర్థిక ఇబ్బందులతో ఉన్న నేపథ్యంలో, వీటి తరలింపు కూడా అసంపూర్తిగా ఉంది. మరికొంత జాప్యం జరిగే పరిస్థితి కూడా కనిపిస్తోంది. దీనికి తోడు అనేక కోర్టు కేసులు కూడా ఉన్నాయి. ఇవన్నీ తేలటానికి మరింత జాప్యం అయ్యే అవకాశం కనిపిస్తోంది. మోర్తు ఆలోచన మంచిదే అయినప్పటికీ.. పైకారణాల వల్ల తన నిర్ణయం ప్రకటించే విషయంలో జాప్యం జరిగే పరిస్థితి నెలకొంది. ఇదే జరిగితే దాదాపుగా 98 శాతంపైగా పనులు పూర్తి చేసుకున్న పశ్చిమ బైపాస్ ప్యాకేజీ -3 పనులు పూర్తి కావటానికి మరికొంత కాలం పట్టే అవకాశం ఉంది.

మూతపడక ముందు చేసుకున్న ఒప్పందంతో తంటాలు!

విజయవాడ వెస్ట్ బైపాస్ వెంబడి ఉన్న కొండపల్లి ల్యాంకో పవర్ లైన్స్ అలైన్‌మెంట్‌ను మార్చేందుకు ఆ పవర్ ప్రాజెక్టు మూతపడక ముందు యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నారు. కాలక్రమంలో ల్యాంకో పవర్ ప్రాజెక్టు మూతపడింది. అప్పులవాళ్లు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించటంతో.. లిక్విడేటర్ నియామకం జరిగింది. లిక్విడేటర్ నేతృత్వంలో మూడు యూనిట్లుగా విభజించి స్క్రాప్‌కు విక్రయించారు. మూడు వేర్వేరు కంపెనీలు వీటిని దక్కించుకున్నాయి. రిలయెన్స్ కంపెనీ ఒక యూనిట్‌ను దక్కించుకోగా, దానిని అది స్క్రాప్‌గా తరలించుకుపోయింది. రాధా టీఎంటీ అనే సంస్థ మరో యూనిట్‌తో పాటు, ప్లాంట్ ల్యాండ్‌ను దక్కించుకుంది. స్క్రాప్‌ను ఇంకా తరలించలేదు. మూడోది మయన్మార్‌కు చెందిన కంపెనీ. ఈ కంపెనీ మూడో యూనిట్, ల్యాంకో లైన్లను కొనుగోలు చేసింది. విజయవాడ బైపాస్ పనులు జరిగి ల్యాంకో లైన్ అలైన్‌మెంట్ మార్చేనాటికి ఆ కంపెనీ మూతపడి పైవన్నీ జరిగాయి. అయినప్పటికీ అలైన్‌మెంట్ మార్పు దిశగా అడుగులు వేయటంతో రైతులు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో ఈ వ్యవహారంలో జరిగిన తప్పులు వెలుగులోకి వచ్చాయి. ఒకసారి జరిగిన తప్పును మరోసారి పునరావృత్తం కానీయకూడదని మోర్తు కూడా భావిస్తోంది. ఈ కారణంగానే జాప్యం జరుగుతోందని సమాచారం.

చంద్ర ప్రకాశం

(5వ పేజీ తరువాయి)

నిర్వహించిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్, దీపావళి వేడుకలకు సీఎం చంద్రబాబు సతీసమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'విజయవాడలో ఉండేవాళ్లు ప్రపంచంలో బ్రహ్మాండంగా రాణిస్తున్నారు. మీతో పుట్టిన వాళ్లు పేదరికంలో ఉన్నారు. అలాంటి వారిని పీ4 బాధ్యతగా తీసుకోవాలి' అని విజ్ఞప్తి చేశారు. ఘంటసాల పవన్‌కుమార్ బృందం సమర్పించిన నరకాసుర వధ నృత్య రూపకాన్ని ఆసక్తిగా తిలకించారు. ఆ తర్వాత జరిగిన సభలో చంద్రబాబు జీఎస్టీ ప్రయోజనాల గురించి వివరించారు. ఫైర్ క్రాకర్స్ షోను ఆయన రిమోట్ నొక్కి ప్రారంభించారు. అనాథ పిల్లలతో కలిసి బాణసంచా వెలుగులను వీక్షించారు. తన సెల్‌ఫోన్‌తో బాణసంచా వెలుగు జిలుగులను వీడియో తీశారు.

బీసెంట్ రోడ్డులో సందడి చేసిన సీఎం

సీఎం చంద్రబాబు తన కాన్వాయ్‌పై బీసెంట్ రోడ్డులోకి వచ్చారు. కాన్వాయ్ దిగిన ఆయన నడుచుకుంటూ ముందుకు సాగారు. రోడ్డుకు రెండు వైపులా దుకాణాలలో షాపింగ్ చేస్తున్నవారు హర్షధ్వానాలు చేశారు. చంద్రబాబు అందరికీ అభివాదం చేస్తూ వీధి వ్యాపారుల దగ్గరకు వెళ్లారు. పలువురిని పలకరించి వారి వ్యాపారాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న పలు దుకాణాలకు కూడా చంద్రబాబు వెళ్లి ఎస్టీ ప్రయోజనాల గురించి ఆరా తీశారు. షాపింగ్‌కు వచ్చిన వారు చంద్రబాబుతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. షాపింగ్‌కు వచ్చిన యువతులతో చంద్రబాబు మాట్లాడారు. పిల్లల్ని ఎత్తుకున్నారు. మట్టి దీపాల ప్రమిదలను పరిశీలించారు.

రాష్ట్రంలో ప్రతి రోజూ పండుగే: కేశినేని శివనాథ్

సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్ సభలో పాల్గొన్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం సమతుల్యంగా తీసుకువెళ్లే ముఖ్యమంత్రి ఉండటం వల్ల రాష్ట్రంలో ప్రతి రోజూ పండగగా ఉందన్నారు. ముఖ్యమంత్రి సహకారం, మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో విశాఖకు గూగుల్ రావటంతో వారం రోజుల ముందుగానే రాష్ట్రానికి దీపావళి వచ్చిందన్నారు. అత్యంత రద్దీగా ఉండే బీసెంటు రోడ్డులో జీఎస్టీ వ్యాపారులను పలకరించటం ఆనందంగా ఉందన్నారు. ఏపీలో వచ్చే మూడేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను స్థానిక యువతకు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామమోహన్, వసంత కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.